


# మనం

చిత్తూరు | తిరుపతి

ఆదివారం 1, మార్చి 2024

4 పేజీలు




### జిల్లాలో ప్రమాదకర రసాయన ఉత్పత్తుల పరిశ్రమల్లో

# ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

**ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు స్పందించాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**





తిరుపతిటౌన్, ఏప్రిల్ 2,మనం న్యూస్: జిల్లాలో ప్రమాదకర రసాయన ఉత్పత్తుల పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని మీటింగ్ హాలు నందు ఫ్యాక్టరీలల్లో అకస్మికంగా జరిగేప్రమాదాల సంక్షోభ నివారణ చర్యలపై డెప్యుటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.రామకృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ సుధాకర్ రావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ జె.రమణయ్య, శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదకర రసాయన ఉత్పత్తుల పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఆకస్మికంగా ఫ్యాక్టరీలల్లో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్ లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు స్పందించేలా వుండాలని తెలిపారు. కర్మాగారములలో ప్రమాదాలు జరగకుండా చూడవలసిన భాధ్యత సంబంధిత యాజమాన్యంపైనే ఉంటుందన్నారు. ఫ్యాక్టరీల్లో సంబంధిత అధికారుల సమక్షంలో మాక్ డ్రిల్ నిర్వహించాలని చెప్పారు. జిల్లా యొక్క ఆఫ్సైట్ అత్యవసర ప్రణాళికను నిపుణుల సహాయంతో సిద్ధం చేయమని సంబందిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మరియు అత్యంత ప్రమాదకర కర్మాగారముల ప్రతినిధులు పాల్గొన్నారు.



## చంద్రప్రభ వాహనంపై శ్రీ కోదండరాముడి వైభవం

తిరుపతి(టీటీడీ),ఏప్రిల్2,మనం న్యూస్ : తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజు బుధవారం రాత్రి 7 గంటలకు స్వామివారు చంద్రప్రభ వాహనంపై భక్తులను అనుగ్రహించారు.ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను నివారిస్తుంది.వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## కష్టపడిన కార్యకర్తలనే
## కుటుంబ సాధికార సారధులు ఎంపిక చేయండి: ఎమ్మెల్యే పులివర్తి నాని.

తిరుపతి రూరల్: గ్రామాలలో ప్రతి 60 మంది ఓటర్లకు ఇద్దరు కుటుంబ సాధికారసారుదులను ఎంపిక చేసే క్రమంలో కష్టపడిన కార్యకర్తలకు ప్రాధాన్య ఇచ్చి ఎంపిక చేయాలన్న చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం రఘునాధ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి నూతన కార్యాలయంలో యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సాధికార సారధుల ఎంపికలో ఒక మహిళ, ఒక పురుషుడు ఉండేటట్లు చూడాలన్నారు. కార్యకర్త, నాయకులే పార్టీకి వెన్నుముక లాంటి వారిని...... వారి శ్రమ ఫలితమే చంద్రగిరిలో టిడిపి ఘన విజయం సాధించిందన్నారు. గ్రామాలలో టిడిపి నాయకులందరూ ఐకమత్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి కచ్చితంగా గుర్తింపు దక్కుతుందన్నారు. టిడిపి నాయకులు వైసిపి నాయకులతో లాలూచీ రాజకీయాలు చేస్తే క్రమశి క్షణ చర్యలు తప్పవన్నారు. మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటా.. మీ కష్టసుఖాలలో తోడై ఉంటానని అన్నారు. నాయకుల మధ్య వివాదాలు వర్గ విభేదాలు విడనాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో ప్రచారం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చంద్రగిరి నియోజ కవర్గంలో ఎన్నడూ లేని విధంగా నాయకులు కార్యకర్తలు టిడిపి సభ్యత్వ నమోదును విజయవంతంగా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను యూనిట్ ఇన్చార్జిలకు ఎమ్మెల్యే పులివర్తి నాని అందజేశారు. టిడిపి సభ్యత్వ గుర్తింపు కార్డులను ప్రతి కార్యకర్తకు ఇంటికి తీసుకెళ్లి అందజేసి, ఆ గుర్తింపు కార్డు యొక్క ప్రయోజనాలను తెలియజేయ ాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎం తిరుమలరెడ్డి, ఏ ఈశ్వర్ రెడ్డి, వి సుబ్రహ్మణ్యం నాయుడు, బెల్లంకొండ మురళి, క్లస్టర్ ఇన్చార్జీలు ఢిల్లీనాథరెడ్డి, ఎస్ గౌస్ భాష, డి బిందు మాధవి, సింగు సుధా, హేమావతి, నాయకులు కే నరసింహారెడ్డి, బిరుదాల భాస్కర్ రెడ్డి, అవిలాల సుధాకర్, పరంధాం యాదవ్, కత్తి సుధాకర్, ఈ ఉమాపతి నాయుడు, జనార్దన్ చౌదరి, బాధూరు కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఉగాది పురస్కారం అందుకున్న డాక్టర్ చంద్రశేఖర్

శాంతిపురం మండలం ఏప్రిల్ 2 మనం: మూగ జీవాల కు వైద్య సేవలు అందించడంలో విశిష్ట సేవలందించిన రాళ్ళబూదుగూరు పశువైద్య శాల డాక్టర్ చంద్రశేఖర్ ఉగాది పురస్కారం అందుకున్నారు.ఉగాది పర్వదినాన రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విజయవాడ లో ఏర్పాటు చేసిన ఉగాది పురస్కార సభలో రాష్ట్ర పశు సంవార్ధక శాఖ సంచాలకులు దామోదర నాయుడు చేతుల మీదుగా విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంరక్షణలో తన సేవలు గుర్తించి పురస్కారం అందించిన ఉన్నత అధికారులకు దన్యవాదాలు తెలుపుతూ ఈ పురస్కారం మరింత భాధ్యత పెంచిందని పాడీరైతులకు తన సేవలు అందించడంలో మరింతగా కృషి చేస్తానని చెప్పారు.

# తెలుగు ను వెలిగించిన ఘనత గురువులదే

**తెలుగు పండితులు జగన్నాథం ను సత్కరించిన ఎమ్మెల్యే**





ఐరాల ఏప్రిల్ 2 మనం న్యూస్: ఎంతో చారిత్రాత్మక చరిత్ర కలిగిన తెలుగును వెలిగించిన ఘనత తెలుగు ఉపాధ్యాయులదేనని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ అన్నారు. బుధవారం ఐరాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలకల నందు తెలుగు పండితులుగా పనిచేస్తున్న జగన్నాథం పదవీ విరమణ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి అధ్యక్షతన ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ , ఎంఈఓ రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు, పాకాల ఎంఈఓ బాబ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మరియు ముఖ్య అతిథులు మాట్లాడుతూ 35 సంవత్సరాలు తెలుగు పండితులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, ఇప్పుడు పదవీ విరమణ పొందుతున్న జగన్నాథంకు శు భాకాంక్షలు తెలియజేసి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఈఓ లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బంధుమిత్రు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువా కప్పి, గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిధర్ బాబు, సీనియర్ నాయకులు హరిబాబు నాయుడు, ఉప సర్పంచ్ బత్తల సురేందర్ నాయుడు, ఎక్స్ ఎంఈఓ గంగయ్య, స్పందన ఫౌండేషన్ శ్యామల,స్కూల్ కమిటీ చైర్మన్ సుజాత శ్రీనివాసులు నాయుడు,యుటిఎఫ్ నాయకులు సోమశేఖర్ నాయుడు, ఏకాంబరం నాయుడు, దేవరాజులు,నాయుడు, రిటైర్డ్ టీచర్ సదాశివ%శీ% , ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వెదురుకుప్పం పోలీస్ వారి ఆధ్వర్యంలో చవట గుంట యందు చలివేంద్రం ఏర్పాటు

వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 2: వెదురు కుప్పం మండలం బుధవారం కేంద్రంలో ప్రస్తుతం వేసవికాలం మొదలైనందువలన అధిక ఉష్ణోగ్రత కారణం చేత ఎవరు కాని వడదెబ్బకు గురి కాకూడదు అనే ఉద్దేశంతో చవట గుంట యందు వెదురు కుప్పం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, కళ్యాణ్, గవాస్కర్ చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది. అదేవిధంగా ఎస్సై మాట్లాడుతూ వెదురుకుప్పం మండల ప్రజలకు ఎండ తీవ్రత వలన ఎవరు కానీ ఇబ్బంది పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.

## టీటీడీ సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలి


4లో


# టీడీపీతోనే యాదవుల ఉన్నతి మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డి





విజయవాడ : టీడీపీతోనే యాదవుల ఉన్నతి సాధ్యమని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, సవిత, కొలుసు పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డి స్పష్టంచేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నర్సింహాయాదవ్ సహా డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డితో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా అచ్చెన్నాయుడు.. యాదవ కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయపన మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ రాకతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం లభించిందన్నారు. వెనుబడిన కులాలకు సీఎం చంద్రబాబునాయుడు మరింత ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అటు రాజకీయంగా, ఇటు సామాజికంగా బీసీలకు గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా గొల్ల నర్సింహయాదవ్ ఎంపిక సరైనదన్నారు. ఆయనెప్పుడూ పసుపు చొక్కాతోనే కనిపిస్తారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితుడు నర్సింహయాదవ్ అని చెప్పారు.

**యాదవులను వ్యాపారులు చేస్తాం : మంత్రి సవిత**

యాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా టీడీపీ ప్రభుత్వాలతోనే సాధ్యమని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత కేబినెట్ లో 8 మంది బీసీలను మంత్రులుగా సీఎం చంద్రబాబు అవకాశమిచ్చారన్నారు. వారిలో సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారధి యాదవ సామాజిక వర్గానికే చెందినవారన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను పల్లా శ్రీనివాస యాదవ్ కు అప్పగించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగానూ యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ను నియమించారన్నారు. యాదవులకు గొర్రెలు, మేకలు, గోవుల యూనిట్లు అందజేయడానికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. యాదవులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించారన్నారు. ఊరిలోనే ఉండి పశువుల మేత ఆర్థికంగా లబ్ది కలిగేలా పశుగ్రాసం సాగుతో పాటు పశువుల ధాణా కూడా అందజేసేలా చర్యలు తీసుంటున్నట్లు మంత్రి సవిత వివరించారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నర్సింహా యాదవ్ కు మంత్రి సవిత శు భాకాంక్షలు తెలిపారు.

**చంద్రబాబుతోనే బీసీలకు న్యాయం : మంత్రి పార్థసారధి**

సీఎం చంద్రబాబునాయుడితోనే బీసీలకు న్యాయం జరుగుతోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. జగన్ అయిదేళ్ల పాలనలో వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కార్పొరేషన్ల పాలక వర్గాలకు నిధులు లేవు సరికదా...కూర్చీలు కూడా సమకూర్చలేదన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్ చూశారని మండిపడ్డారు. మరో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, టీడీపీలో కష్టపడే వారికి ప్రాధాన్యముంటుందని మరోసారి నిరూపితమైందన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, టీడీపీకి బీసీలు ఎప్పుడూ బ్యాక్ బోన్ గానే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ల నారాయణరావు, వీరంకి గురుమూర్తి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ కూటమి నాయకులు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే, వడ దెబ్బ పై ప్రజలకు అవగాహన





మదనపల్లి, ఏప్రిల్ 2,మనం న్యూస్: ఫ్రైడే డ్రైడే మరియు వడదెబ్బపై ప్రజలకు అవగాహన అవసరం అని ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ మరియు మలేరియా సబ్ యూనిట్ అధికారి ఖలీలూళ్ళాఖాన్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖధికారి వారి ఆదేశాల మేరకు మదనపల్లి అర్బన్ పరిధిలోని నీరుగట్టు వారిపల్లి సచివాలయం పరిధిలో ఉన్న గజ్జలకుంట మరియు అప్పారావు వీధి, అప్పారావుతోటలలో ప్రజలకు వడ దెబ్బ, ఫ్రైడే డ్రైడే పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ మాట్లాడుచు వేసవి కాలం ప్రారంభం ఐనందువల్ల వేడి వల్ల ఆరు బయట నిద్రించడం, గాలి కొరకు తలుపులు, కిటికీలు తెరచి ఉంచడం వల్ల దోమలు ఇళ్ల లోకి చేరడం వాటి కాటు వల్ల జ్వరాలు ప్రభాలుతాయి అన్నారు. ఎండలు క్రమేపి ఎక్కువ అవుచున్న దరిమిలా ఇప్పటికే వాతావరణ శాఖ, రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖలు హెచ్చరికలు జారీచేసాయి. కావున ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి. ఎక్కువగా ఎండ కు గురి కావడం వల్ల మెదడు లో ఉష్ణోగ్రత ను నియంత్రణ చేసే కేంద్రం దెబ్బతిని వడ దెబ్బ కు గురి అయి సరైన సమయం లో ప్రధమ చికిత్స అందక పోతే చనిపోయే ప్రమాదం ఉంద న్నారు. అలాగే వేసవి లో నీటి కొరత వల్ల నీరును నిల్వ ఉంచుకోవడం వల్ల, నిల్వ నీటి పై మూతలు పెట్టక పోవడం వల్ల దోమలు గుడ్లు పెట్టి అవి లార్వాలు గా మారి 14వ రోజుకు పెద్ద దోమలు గా మారి మనకు దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగీ, ఫైలేరియా, మెదడు వాపు, చీకున్ గున్య వంటి జ్వరాలను వ్యాప్తి చేస్తాయి. ముక్యంగా వడ దెబ్బ కు, యీ విషజ్వరాలకు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే గర్భవతి, భాలింతలు, 10సంవత్సరాల లోపు పిల్లలు, 60సంవత్సరాల పైబడిన వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రతీ శుక్రవారం నీరు నిల్వ ఉన్న తోట్టెలు, డ్రమ్ములు కాళీ చేసి ఎండ కు లేదా గాలికి ఆర బెట్టాలి. ఇలా చేయడం వల్ల దోమలు పెట్టిన గుడ్లను, లార్వాలను నిర్మూలన చేయవచ్చు. జ్వరాల వ్యాప్తిని అరికట్టవచ్చు. పొలం పనులు చేయు కూలీలు, రైతులు ఉదయం ఆరు గంటలనుండి పదకొండు గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు గంటల పైబడి మాత్రమే పని చేయాలి. ప్రతీ గంట కు గ్లాస్ నీరు త్రాగాలి. ఓ. ఆర్. ఎస్. పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలి. అత్యవసరం ఐతే తప్ప 11గం పైన బయటకు వెళ్ళరాదు. వెళ్ళవలసి వస్తే గొడుగు తీసుకెళ్లాలి. మాంసాహారం, ఉప్పు, కారం, మసాలాలు తగ్గంచి తినాలి. దోమతేరలు వాడాలి. కిటికీలకు మెష్ వేయించాలి. సాయంత్రం వేళ ఇళ్ల లో వేపాకు పొగ వేసుకోవాలి అన్నారు.అనంతరం మాలతీయాన్ మందును స్ప్రేయర్ ద్వారా పిచికారీ చేయించారు. నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సానిటరీ కార్యదర్శులు రెడ్డెప్ప, బాలాజీ, మహమ్మద్ జిలాని, ఆరోగ్య కార్యదర్శులు జగదీశ్వరి, విజయలక్ష్మి, శంకరమ్మ, హేమలత, ఆశా కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటనను విజయవంతం చేద్దాం

**అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**




చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 2మనం న్యూస్ :చిన్నగొట్టిగల్లు మండలంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి విచేస్తున్న, ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటనను కూటమి శ్రేణులు విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బుధవారం అధ్యక్షుడు బెల్లంకొండ మురళి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు గురువారం ఉదయం 08:30 నిమిషాలకు చిన్నగొట్టిగల్లు మండలం, రంగన్నగారిగడ్డ గ్రామంలో పశువుల నీటి తొట్లు ప్రారంభానికి భూమి పూజా కార్యక్రమం. 09:30 నిమిషాలకు తొగటపల్లి గ్రామంలో %=.ా%.వాటర్ ప్లాంట్ ప్రారంభం. 10:00 గంటలకు , బొల్లినేని వారి పల్లి గ్రామంలో సి.సి రోడ్డు ప్రారంభం 11:30 నిమిషాలకు , జడ్పీ హైస్కూల్ నందు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సంద్రా మోహన్ రెడ్డి అన్న సంద్రా రెడ్డప్ప గారి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు తదుపరి మధ్యాహ్నం 02:00 గంటలకు చిన్నగొట్టిగల్లు మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో 50 శాతం సబ్సిడీతో మంజూరు అయిన వ్యవసాయ పనిముట్లు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని, 02.30 నిమిషాలకు రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి శ్రీ మౌలాలి గారి తల్లి మరణించి నందున వారి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.అనంతరం 03:00 గంటలకు భాకరాపేట అటవీ శాఖ అధికారి వారి కార్యాలయం నందు ఏనుగుల దాడిలో పంట నష్టం వాటిల్లిన సుమారు 58 మంది రైతులకు నష్ట పరిహార చెక్కులు అందజేస్తారన్నారు.చిన్నగొట్టిగల్లు మండల ప్రజలు,ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొని సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు .

# ఎమ్మెల్యేగా మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటా..

**ప్రతి సమస్యను పరిష్కరించేలా పని చేస్తా**

**గ్రీవెన్స్ డేలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ వెల్లడి**





ఐరాల ఏప్రిల్ 2 మనం న్యూస్ పూతలపట్టు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందనను లభించింది. బుధవారం చిత్తూరులోని లక్ష్మీనగర్ కాలనీలోని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారి కార్యాలయంలో నిర్వహించి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గోని ప్రజల సమస్యలను నేరుగా విని, సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా ఆలకించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించగా, మరికొన్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించి, తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మొత్తం 200లకు పైగా విన్నతులు అందాయి. ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, యువత ఉద్యోగ అవకాశాలు, శ్మశాన స్థలానికి దారి తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ.. "ప్రజల సమస్యలే నా సమస్యగా భావించి ప్రతి ఒక్క సమస్య పరిష్కరించేలా పని చేస్తానని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడమే ప్రజా ప్రతినిధిగా తన మొదటి భాధ్యత అని అన్నారు. గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువై, వారి సమస్యలు నేరుగా పరిష్కరించే భాగ్యం దక్కిందని ఆయన పేర్కొన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో నుండి ఎన్నో సమస్యలతో మా వద్దకు వచ్చిన వారి కష్టం వినడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతుందా లేదా అనేది ఆరా తీస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలనేది లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, ప్రజా సమస్యలపై అధికారులు బాధ్యతగా వ్యవహరించి సత్వర పరిష్కారాలు చూపేవిధంగా పని చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. నా నియోజకవర్గ ప్రజలు ఎటువంటి సమస్యలతో బాధపడకుండా చూడడం నా ప్రథమ కర్తవ్యం" అని చెప్పిన ఆయన. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారు నన్ను నేరుగా సంప్రదించి వారి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు న్యాయం చేయడంలో ఎవరికీ వత్తాసు పలికేది లేదని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, తవణంపల్లె మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, యాదమరి మండల ప్రధాన కార్యదర్శి వెంక రబ్బీ, బంగారుపాళ్యం ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, బంగారుపాళ్యం క్లస్టర్ ఇంచార్జ్ ఎన్.పి.ధరణీ నాయుడు మరియు నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గోన్నారు.

# కడా కార్యాలయంలో కుప్పం అభివృద్ధిపై సమీక్ష సమావేశం కార్యక్రమంలోకడాపిడి వికాస్ మరమ్మత్



కుప్పం ఏప్రిల్ 2 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ కి సంబంధించి కడ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడా పిడి వికాస్ మర్మత్ మాట్లాడుతూనియోజకవర్గంలో సుమారు 11 వేల ఇళ్లను మంజూరు చేయడం జరిగిందనినీటి సమస్యలను పరిష్కరించరించేందుకు ఇప్పటివరకు సుమారు రూ. 4 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు2026 డిసెంబర్ నెలలోపు నియోజకవర్గ వ్యాప్తంగా సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామనిపాఠశాలల రూపురేఖలను మార్చేందుకు రూ.10 కోట్లు కేటాయిస్తాం 2 నెలల్లో రోడ్ల నిర్మాణం పూర్తి మునిసిపాలిటీని మోడ్రన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామనిఎస్సీ హాస్టళ్లలో రూ. 3 కోట్లతో మరమ్మత్తు పనులు నీయోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాంజాబ్ మేళాలో 345 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయనిమధర్ డైరీ, అలీప్ సంస్థల్లో సుమారు 12 వేల ఉద్యోగాలు వస్తాయని5 ఏళ్లలో సుమారు 30 వేల మందికి ఉపాధి కల్పించాలని కార్యాచరణ రూపొందించామనికుప్పం పట్టణంలో నూతనంగా 2 పార్కులు ఏర్పాటు చేస్తున్నాం.. మున్సిపాలిటీకి మాస్టర్ ప్లాన్ ఏర్పాటు చేస్తామనిజూన్ నెల నుండి కుప్పం మున్సిపాలిటీలో ఎలక్ట్రిసిటీ, బ్యూటిఫికేషన్ పనులు చేపడతాంమున్సిపాలిటీలో ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడతాం.కుప్పం నియోజకవర్గ అభివృద్ధి పై సిఎం చంద్రబాబు తరచూ సమీక్షిస్తున్నారనిరెండు రోజుల్లో నిర్వహించిన సదరం క్యాంపులో రికార్డు స్థాయిలో 5,175 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామనిమొట్టమొదటి సారిగా కుప్పంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాంఇప్పటివరకు 7 ప్రాజెక్టులను కుప్పం నియోజకవర్గానికి తీసుకొచ్చామని కడా పిడి వికాస్ మరమ్మత్ తెలిపారు.

# అంతర్జాతీయ ఆటిజందినోత్సవం




ఏప్రిల్ 2మనం న్యూస్ నారాయణవనం: ఏప్రిల్ 2- 2025 తేదీన నారాయణవనం మండలం ఎంపీపీ ఎస్ మెయిన్ పాఠశాల నందు నారాయణవనం ఎంఈఓ హెచ్.ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి చంద్ర మేడం అధ్యక్షతన అంతర్జాతీయ ఆటిజం దినోత్సవ వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి చంద్ర మేడం మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు భవితా కేంద్రంలో జరిగే విద్యాబోధన కార్యక్రమాలు వివరరించి ఆటిజం పిల్లలను గూర్చి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. భవిత కేంద్రంలో ప్రత్యేక ఉపాధ్యాయులు %ా%. విజయన్ మరియు బి భరత్ ప్రత్యేక అవసరాలు కలిగిన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రస్తుతం ఈ ఆటీజం రోజురోజుకీ పెరిగిపోతుంది.ప్రపంచవ్యాప్తంగా ప్రతి 42 మంది పిల్లల్లో ఒకరు దీని బారిన పడుతున్నారని, సర్వేలు చెబుతున్నాయి. మనదేశంలో ప్రతి 68 పిల్లలలో ఒకరు దీని బారిన పడుతున్నారు. అమ్మాయిలకన్నా అబ్బాయిల్లో ఇది ఎక్కువగా ఉండటం గమనార్హం ఆటిజం యొక్క లక్షణాలు మాటలు ఆలస్యంగా రావడం,రాకపోవడం జరుగుతుంది.పూర్తి వాక్యాలను పలకలేక,చెప్పిందే పదే పదే చెప్పడం.అవసరమైన వాటిని నోటిలో చెప్పలేక వస్తువులను వేలితో చూపించడం, ఇతరులతో కలవలేకపోవడం, ఒక్కరిగా ఆడుకోవడానికి ప్రయత్నిస్తారు. పిలిచిన స్పందించకపోవడం కళ్ళలోకి నేరుగా చూడలేకపోవడం, చేసిన పనులే మళ్లీమళ్లీ చేయడం, చేతులు కాళ్లు అదేపనిగా ఊపటం, చప్పట్లు కొట్టడం,చిన్న శబ్దాలను కూడా తట్టుకోలేకపోవడం, ఇలాంటి అనేక లక్షణాలను ఈ పిల్లలు కలిగి ఉంటారు.

వీరి కోసం మన ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి గారు ప్రతి మునిసిపాలిటీ పరిధిలో ఒక ఆటిజం కేంద్రం ఏర్పాటు చేసి వీరికి విద్యాభ్యాసం చేయడానికి గుర్తించి సహాయ సహకారాలు అందించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నారని, అవగాహన కల్పించడం జరిగింది. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేసి,స్వీటు మరియు సేవరీలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, సిఆర్పిలు మరియు %వీ=జ% సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పీపీఎస్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ!




పలమనేరు, ఏప్రిల్ 2 మనం న్యూస్: పలమనేరు పర్యవేక్షణ సమితి ఆధ్వర్యంలో గత 15 రోజుల మునుపు తిరుపతికి చెందిన అమెరికన్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో స్థానిక ఎన్జీవో హెూం నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నందు ఎంపికైన 60 మందికి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేపట్టిన పిదప బుధవారం హాస్పిటల్ నుండి విచ్చేసిన ప్రత్యేక వైద్య బృందం శస్త్ర చికిత్స చేసిన వారందరినీ మరొకసారి పరీక్షలు నిర్వహించి వారందరికీ కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేయడానికి కావలసిన కొలతలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిపిఎస్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్ళై, ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు, పిపిఎస్ కార్యదర్శి నరసింహులు, కోశాధికారి సన్నీ రాజు, నారాయణ, దొరస్వామి, సాంబయ్య, విజయ్ కుమార్ రెడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.

## లద్దిగం రీ సర్వేను పరిశీలించిన తహసిల్దార్ హనుమంతు.



చౌడేపల్లి ఏప్రిల్ 2 మనం న్యూస్.: మండలంలోని లదిగం లో జరుగుతున్న వ్యవసాయ భూములరీ సర్వేను మండల తహసిల్దార్ హనుమంతు బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ భూములకు సంబంధించిన రికార్డులను సరిచూసుకోవాలన్నారు వ్యత్యాసాలు ఉంటే తగిన భూమి రికార్డులు కార్యాలయానికి తీసుకొచ్చి సరి చేసుకోవాలన్నారు అంతేకాకుండా రీ సర్వేలో ఎప్పటికప్పుడు కూసాలు నాటుకొని తమ చెక్ బందీలను సరిచూసుకోవాలన్నారు అనంతరం రికార్డులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కొనసాగర్ రెవెన్యూ అధికారులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి



డాక్టర్ పవన్ కుమార్. చౌడేపల్లి ఏప్రిల్ 2 మనం న్యూస్: ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండలం వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ సూచించారు బుధవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలో అతి తీవ్రంగా ఉన్నాయి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు ఎండ తీవ్రతలు అధికంగా ఉన్నందున చిన్న పిల్లలు వృద్ధులు ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు ఎండలు ఎక్కువగా ఉండటంవల్ల నీరు కొబ్బరినీరు పళ్ళ రసాలు ఓ ఆర్ ఎస్ వంటి ద్రవ పదార్థాలను అధికంగా తీసుకోవాలన్నారు వీలైనంతవరకు ఉదయం 11 గంటలు లోపు సాయంత్రం నాలుగు గంటల పైన బయట తిరగాలని ఆయన ప్రజలకు సూచించారు

## అసాంఘిక శక్తుల పై పోలీసుల డేగ కన్ను

**చిన్నగొట్టిగల్లు, ఎర్ర వారిపాలెం మండలాల కవాతు నిర్వహణలో ఆర్.ఎస్సై పుల్లన్న, ఎస్సై రాఘువేంద్ర, స్పెషల్ బ్రాంచ్ ఏ ఎస్సై దస్తగిరి లు విస్తృత పర్యవేక్షణలు**




చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 2 మనం న్యూస్: సమాజంలో ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించనని,అలాంటి అసాంఘిక శక్తుల పై పోలీసులు డేగ కన్నులతో పర్యవేక్షించి ఏరి పారేస్తామని భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ఎస్సై రాఘవేంద్ర, ఆర్ఎస్ఐ పుల్లన్న, స్పెషల్ బ్రాంచ్ ఎ ఎస్సై దస్తగిరి లు సంయుక్తంగా చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాలెం మండలాల్లో పోలీసు కవాతులను పటిష్టం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవేంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గాని పట్టణ ప్రాంతాలలో గాని బెల్ట్ షాప్ నిర్వహణలు,గంజా,ఎర్రచందనం వంటి అక్రమ రవాణాలపై ఆరా తీసారు. శాంతిభద్రతలను కాపాడమే పోలీసుల ధ్యేయమన్నారు. అడవులలో వన్యప్రాణులను వేటాడడం నేరమన్నారు. వేటగాళ్లు వాడే నాటు తుపాకీలపై ఆరా తీశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని అలాంటి వారిపై కఠిన

## లింగాల హైస్కూలు అటెండర్ షరీఫ్‌కు ఘనంగా పదవీవిరమణ సన్మానం

**ఉత్తమ ఉద్యోగి అటెండర్ షరీఫ్ సేవలు ప్రశంసనీయం**

**లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ సాతుపాటి ప్రసాద్**



ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని, ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి వ్యక్తి, ఏదో ఒకనాడు ఉద్యోగ విరమణ చేయవలసిందేనని, కానీ తాను పనిచేసిన కార్యాలయంలో ఆఉద్యోగి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని, 43 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో సింహాద్రిపురం, వెలిదండ్ల లింగాల హైస్కూళ్లలో ఎంతో ఓర్పుతో, నేర్పుతో విశేషసేవలు అందించిన మహమ్మద్ షరీఫ్ సాహెబ్ చిరస్మరణీయుడని, పదవీవిరమణ అనంతరం ఆయనశేషజీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగిపోవాలని ఆకాంక్షిస్తున్నట్లు లింగాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాతుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. లింగాల హైస్కూల్లో అటెండర్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఆఫీస్ సబార్డినేట్ మహమ్మద్ షరీఫ్ దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జ్ఞాపిక అందజేసి, పూలమాల వేసి, దుశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు మేళతాళాలతో ఘనంగా ఆయన ఇంటివరకు తీసుకువెళ్లి వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థులకు విందుభోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, కృష్ణమోహన్, సురేష్ రెడ్డి, రఘునాథ రెడ్డి, బాబయ్య, షరీఫ్ కుటుంబ సభ్యులు మస్తాన్ భాష, రియాజ్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తిరుపతి గంగమ్మ ఆలయ నూతన పాలకవర్గం సభ్యులకుసన్మానం

కుప్పం ఏప్రిల్ 2 మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతిగంగమ్మ ఆలయ నూతన పాలకవర్గసభ్యులకు బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలి సభ్యులకు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మరియు టి టి డి బోర్డు మెంబర్ శాంతారాం శాలువా కప్పి, టీటీడీ డైరీలను అందజేసి సన్మానించారు. అనంతరం నూతన పాలకమండలి సభ్యులకు ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులు శాంతారాం, పార్టీ విస్తరణ కమిటీ విభాగం అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు, మున్సిపాలిటీ అధ్యక్షులు రాజకుమార్,మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## పెన్షనర్స్‌డే కార్యక్రమం ను విజయవంతం చేయండి.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 02,మనం న్యూస్. ఈ నెల నాలుగవ తేదీన నిర్వహించనున్న పెన్షనర్స్ డే ని విజయవంతం చేయాలని సంఘ అధ్యక్షులు వెంకయ్య కోరారు. ఈ సందర్బంగా ప్రభుత్వ ఉద్యోగులు 25మంది సీని యర్లకు సన్మానముశుక్రవారం ఉదయం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వాస్పత్రి చెంచులక్ష్మి కాలనీ దగ్గర ఉన్న పెన్షనర్స్ భవన%శీ% లో శ్రీకాళహస్తి విశ్రాంత ఉద్యోగుల సంఘం వారిచే పెన్షనర్స్ డే తదుపరి 25 మంది సీనియర్లకు సన్మానము జరుగుతుందని బి.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి పెన్షనర్లు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో విచ్చేసి.జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సత్యవేడు, ఏప్రిల్ 02,మనం న్యూస్. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా పలువురు రైతులకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాయితీ ధరలపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు.బుధవారం మండల పరిధిలోని మదనంబేడు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేశారు.కార్యక్రమం లో ఎంపీడీవో చంద్రశేఖర్,టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆఫ్ కేజీ వీల్స్ వ్యవసాయ పనిముట్లను ముగ్గురు రైతులకు రాయితీ ధరలపై ఎమ్మెల్యే ఆదిమూలం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతన్నల సంక్షేమాన్ని అప్పటి ప్రభుత్వం విస్మరించిందన్నారు.కనీసం రైతులు అవసరమైన వ్యవసాయ పనిముట్లు కూడా సబ్సిడీ ధరలపై ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు అవసరమైన వ్యవసాయ పనిముట్లను రాయితీ ధరపై అందిస్తున్నామన్నారు.రైతులు కూడా దీన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ ఏవో మురళి,వ్యవసాయ అసిస్టెంట్లు రుద్రయ్య, టిడిపి నాయకులు శశిమోహన్ నాయుడు,మురళి, ప్రభాకర్ రెడ్డి,సుబ్రమణ్యం రాజు,ఆనందన్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల పనితీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికం.....

### రెవెన్యూ మరియు సర్వే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి..... జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, ఏప్రిల్ 02: మనం న్యూస్: రెవిన్యూ అధికారుల పనితీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికమని రెవెన్యూ మరియు సర్వే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని సుధా ఫంక్షన్ హాల్ లో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో... రాయచోటి డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలతో రెవెన్యూ అంశాలపై డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారుల సదస్సు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ పిర్యాదులు, రీ సర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్ లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గుర్రంకొండ తాసిల్దార్ ఈ సమావేశంలో అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలలో తీసుకోవాల్సిన చర్యలపై సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలు వెలిబుచ్చిన సందేహాలకు అనుమాన నివృత్తి చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... రెవెన్యూ అధికారుల పనితీరును ప్రజలందరూ పరిశీలిస్తూ ఉంటారని రెవెన్యూ సిబ్బంది పనితీరు రాష్ట్ర పనితీరుగా ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు ఎట్టి పరిస్థితులలో అన్యాక్రాంతం కాకూడదని ఆదేశించారు. ఈ సర్వే కి ముందు ఫ్రీ సర్వే తర్వాత ప్రభుత్వ భూమి లో ఎటువంటి మార్పు రాకూడదని స్పష్టం చేశారు. హౌసింగ్ పట్టాల హరి వెరిఫికేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు జరగరాదని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి వారందరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు గుర్తించాల్సిన భూముల విషయంలో ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించారన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. మండలాలలో ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. కోర్టు కేసులలో ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు. గ్రామాలలో రీ సర్వే చేయాల్సి వచ్చినప్పుడు.. వీఆర్వో, గ్రామ సర్వేయర్లు సమన్వయంగా పనిచేయాలన్నారు. వీరి పనితీరును తాసిల్దార్ మరియు మండల సర్వేయర్లు ఏ రోజు కా రోజు తగిన పర్యవేక్షణ చేయాలన్నారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ... రెవెన్యూ సిబ్బంది చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో రకరకాల అనుమానాలు వస్తాయని వాటన్నిటిని ఈ సదస్సు ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పూర్తి అయిన ప్రతి పనిలో రిమార్క్స్ కాలమును తప్పనిసరిగా వాడి సంబంధిత అంశాలను చేర్చాలని ఆదేశించారు. రెవిన్యూ అంశాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సర్వేకు సంబంధించి గ్రౌండ్ ట్రూథింగ్, పిఓటి లలో లక్ష్యాలను


# సూర్యప్రభ వాహనంపై శ్రీ కోదండరాముడి కటాక్షం





తిరుపతి(టీటీడి),ఏప్రిల్1మనం న్యూస్: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు స్వామివారు సూర్యప్రభ వాహనంపై దేదీప్యమానంగా ప్రకాశించారు.ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సూర్యుడు తేజోనిధి. సకలరోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటివల్ల పెరిగే సస్యాలు, చంద్రుడు, అతని వల్ల పెరిగే ఔషధాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి.అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఏప్రిల్ 3న రథోత్సవం శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో 8వ రోజైన గురువారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 5.15 గంటలకు మీన లగ్నంలో స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 9.15 గంటలకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

## మల్లవరం , నాయుడుపేట జాతీయ రహదారుల విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతిటౌన్, ఏప్రిల్ 2,మనం న్యూస్ : మల్లవరం , నాయుడుపేట 4, 6 లైన్లు జాతీయ రహదారుల విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు మల్లవరం నాయుడుపేట జాతీయ రహదారుల రోడ్ల విస్తరణ పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, వర్చువల్ గా నేషనల్ హైవే చెన్నై పిడి రవీంద్ర రావు తో కలిసి సమీక్షిస్తూ.. మల్లవరం నాయుడుపేట జాతీయ రహదారుల 4, 6 లైన్లు విస్తరణ కారణంగా క్రాస్ చేసే చెరువుల వద్ద సప్లై చానల్స్ వద్ద, రోడ్ల విస్తరణ పనులు కు సంబందించి ఇరిగేషన్ శాఖ అధికారులను ను సంప్రదించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు తప్పనిసరిగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్

### వ్యవసాయం, ఉద్యాన రంగం, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ వంటి వ్యవసాయ అనుబంధ రంగాలలో జిల్లాను ఉన్నత స్థానంలో నిలిపేందుకు సంబందిత శాఖ అధికారులు కృషి చేయాలి





తిరుపతి, ఏప్రిల్ 2,మనం న్యూస్ : వ్యవసాయం, ఉద్యాన రంగం, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ వంటి రంగాలలో జిల్లాను ఉన్నత స్థానంలో నిలిపేందుకు సంబందిత శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు.

బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరము నందు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లాలో వ్యవసాయం, ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, పకృతి వ్యవసాయం తదితర వ్యవసాయ అనుబంధ శాఖల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను అంది పుచ్చుకొని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభించేలా ప్రగతిపథంలో నిలపాలన్నారు. 30 రకాల విత్తనాలను కలిపి ఎకరాకు 10 కిలోల చొప్పున తయారు చేసిన ప్రీ - మాన్సూన్ డ్రై సోయింగ్ విత్తనాలు భూమిలో చల్లితే నేల సారవంతమై ఎరువు వాడకం తగ్గి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. చీడపీడలు ఉధృతి తగ్గి నీటి నిల్వ శాతం పెంచుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులందరూ ఈ " ప్రీ - మాన్సూన్ డ్రై సోయింగ్" (%ూవీణూ%) వేసి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. 2025-26 సంవత్సరానికి సుమారుగా 40 వేల ఎకరాలలో విత్తనాలను పంపిణీ చేసి నాటించాలని తెలిపారు. లోతు జలాలలో వేటాడే సముద్రపు రొయ్యల ఉత్పత్తులను పెంచడం కోసం పడవలను సబ్సీడీ మీద పంపిణీ చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సముద్రపు నాచు ఉత్పత్తి పెంచే దిశగా రైతులకు సబ్సీడీ మీద అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద రొయ్యల చెరువు వద్ద కాలువలు, వ్యర్థ జాలాల కాలువల పూడికతీత అప్రోచ్ రోడ్ తదితర పనులను పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. రొయ్యల చెరువుల కట్టల పునరుద్దరణ మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ లు, చెరువుల యొక్క లోతు తదితర పనులను కూడా ఉపాధి హామీ పథకం క్రింద పనులు పూర్తి కావాలని తెలిపారు. జోన్ తో సంబంధం లేకుండా ఆక్వా రైతులకు యూనిట్ కి 1.50/- విద్యుత్ ని రాయితీతో అందించేలా చూడాలన్నారు. జిల్లాలో చేపల వేట నిషేధ సమయంలో చెల్లించే మత్స్యకార భరోసాను ప్రభుత్వం నుండి అందే మార్గ నిర్దేశాల మేరకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా ఒక్క మామిడి పంటలే కాకుండా కొత్తగా ఇతర పంటలను వేసేందుకు రైతులకు అవగాహన కల్పించుటలో కృషి చేయాలన్నారు. ఇతర పంటలు డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, వంటి పంటలకు అనుకూల పరిస్థితులు కల్పించి జిల్లాలో ఔత్సాహిక రైతులు సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు.

పశుసంవర్ధక శాఖకు సంబంధించి జిల్లాలో 10 వేల ఎకరాలను సాగుకు యోగ్యమై సాగులోలేనటువంటి భూములను గుర్తించి బహువార్షిక పశుగ్రాసాలు (%వీ+ చీ=జు+హా%) పథకం ద్వారా సాగులోకి తీసుకొచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పాడి పశువుల కొనుగోలు కోసం రుణ సహాయం కోసం ఎదురుచూసే రైతులను గుర్తించి ఎల్.డి.ఎం, డి.ఆర్.డి.ఏ పి.డి, సమన్వయము చేసుకొని రుణాలను మంజూరు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా పకృతి వ్యవసాయ అధికారి షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టండి

### కమిషనర్ ఎన్.మౌర్య





నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్, డి.ఆర్.మహల్ రోడ్డు, హరేరామ హరే కృష్ణ మార్గం, న్యూ బాలాజి కాలనీలోని ట్రాన్స్ఫర్ స్టేషన్, అన్నా క్యాంటీన్ ను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు చోట్ల భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటున్నాయని వాటిని వెంటనే శుభ్రం చేయించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో స్వీపింగ్, చెత్త కుప్పల తొలగింపు ప్రతి రోజూ చేయాలని అన్నారు. గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన చెత్త నిర్వహణ పాయింట్ లాగే అపార్ట్మెంట్ ల వద్ద చేసేలా చూడాలని, ఇస్కాన్ వంటశాల వద్ద తడి చెత్త తో గ్యాస్ ఉత్పత్తి చేస్తున్న విధంగా హోటల్స్ వారు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అన్నా క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుకోవాలని, సరైన వేళల్లో ఆహార పదార్థాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, రమణ, మధుబాబు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రెవిన్యూ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం




రాజంపేట, ఏప్రిల్ 2,మనం న్యూస్: బుధవారం రాజంపేట బోయనపల్లిలోని అన్నమాచార్య యూనివర్సిటి ఆడిటోరియంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి ఆధ్వర్యంలో... రాజంపేట డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలతో రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై డివిజన్ స్థాయి 2వ రెవెన్యూ అధికారుల ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పిజిఆర్ఎస్ పిర్యాదులు, రీ సర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్ లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలలో తీసుకోవాల్సిన చర్యలపై సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలు వెలిబుచ్చిన సందేహాలకు అనుమాన నివృత్తి చేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

# మధుర స్మృతుల సంస్కారం జ్ఞానాన్ని గుర్తుకు తెచ్చింది.

**డాక్టర్ రామచంద్ర.**



పీలేరు ఏప్రిల్ 2మనం న్యూస్: బుధవారంపీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల 1975 ఎస్.ఎస్.సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సంస్కారం జ్ఞానాన్ని ఒక మరపురాని జ్ఞాపకం అని విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు డాక్టర్ రామచంద్ర అన్నారు.. 50 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులుతమచిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. 82 సంవత్సరాల వయస్సులో కూడా తమ విద్యార్థులఆహ్వానాన్ని మన్నించి వచ్చిన గురువులు రెడ్డిసుబ్రహ్మణ్యం ,కె.ఆర్. వెంకట్ రెడ్డి అనారోగ్య పరిస్థితుల్లోవున్నాతన శిష్యులు కోసం వచ్చి సన్మానం పొందడం సంతోషదాయకమని బెంగళూరు,మైసూర్, హైదరాబాద్,తిరుపతి వంటి దూర ప్రాంతాల నుండి కూడాపూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు.శంకర్ రాజు యొక్క కవితలు పీలేరు యొక్కగొప్పతనాన్ని, పూర్వ విద్యార్థుల అనుభవాలనుచిన్ననాటి జ్ఞాపకాలనుఅందరికీగుర్తు చేశాయి..సమావేశంలో పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం, టేబుల్స్ తయారు చేయడం.మెరిట్ స్కాలర్‌షిప్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అందించడం.ప్రతి సంవత్సరం ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించడం.పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం.ప్రభుత్వ పాఠశాలలో కావలసిన సౌకర్యాలు కల్పించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమ్మేళనం కేవలం పూర్వ విద్యార్థులను కలపడమే కాకుండా, పాఠశాల అభివృద్ధికి, పేద విద్యార్థులకుసహాయం వేదికగా మారింది.ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థులమధ్య స్నేహాన్ని, అనుబంధాన్ని మరింత బలపరిచింది.75 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబముతో హాజరయ్యారు.ఈ సమావేశానికిఅధ్యక్షులుగా రామచంద్ర, మల్లికార్జున రెడ్డి,శంకర్రెడ్డి,ఈశ్వరరావు, సేతు మాధవరెడ్డి, పురం రమణ, నాగరాజు,జ్యువలరీ ప్రకాష్, వందమంది పూర్వ విద్యార్థులువివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.

## ఏపీలో 98 మంది

# ఎస్సీ ఎస్టీ సెల్ పోలీస్ స్టేషన్‌ల డిఎస్పీల డీఎస్పీలు మాయం

**చంద్రబాబు జోక్యం చేసుకొని రాష్ట్రంలో డిఎస్పిలను నియమించాలి....**

**హెూం మంత్రి డిజిపి లకు ఈ సమస్య పట్ల చిత్తశుద్ధి లేదు....**

**ఏప్రిల్ చివరి వారంలో చలో విజయవాడ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు..**





మదనపల్లి, ఏప్రిల్ 2, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024వ సంవత్సరంలో గుట్టు చప్పుడు కాకుండా 98 మంది ఎస్సీ ఎస్టీ స్పెషల్ పోలీస్ స్టేషన్ల డిఎస్పి లను రాష్ట్రవ్యాప్తంగా పోస్టింగులను రద్దు చేసిందని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు ఆరోపించారు.ఈ స్పెషల్ డీఎస్పీల వ్యవస్థను ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని బలపరచడానికి ఎస్సీ, ఎస్టీ బాధితుల వర్గానికి మెరుగైన నిత్యవసర న్యాయాన్ని అందించడానికి పటిష్టంగా చట్టాన్ని అమలు చేయడానికి జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల ద్వారా 2014వ సంవత్సరంలో ఈ స్పెషల్ డీఎస్పీల వ్యవస్థను ఏర్పాటు చేశారని వీరు తెలియజేశారు.ఈ ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పి లను 2024లో పోస్టింగులు రద్దు చేసినప్పటికీ కొత్త ప్రభుత్వం బాధ్యతలు తీసుకున్న తర్వాత ఈ విషయం వారికి తెలియజేసినా ఏమాత్రం సమస్య పరిష్కార దిశగా చర్యలు లేదని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గత నెలలో బిజెపి వారి దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పెద్దగా పట్టించుకోలేదని తదుపరి ఢిల్లీ పర్యటనలో భాగంగా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డీజీపీ కి ఈ విషయం పట్ల లేఖ రాయించి సమస్య పరిష్కరించమని సూచించామన్నారు తదుపరి రాష్ట్ర హెూం మంత్రి అనితను కలిసి రాతపూర్వకంగా మరియు రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ కేసులు పట్ల పోలీసులు తీరు పట్ల ఎస్సీ,ఎస్టీ సమాజానికి జరుగుతున్న నష్టం పట్ల పూర్తిగా తెలియజేశామని వెంటనే ఎస్సీ ఎస్టీ స్పెషల్ పోలీస్ స్టేషన్ లకు డిఎస్పీలకు పోస్టింగులు ఇచ్చి పటిష్టం చేయాలని వారికి సూచించినామన్నారు. తదుపరి హెూం మంత్రి అనిత స్పందిస్తూ కాస్త సమయం అడిగారని ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వీరు తెలియజేశారు. ప్రస్తుతం ఈ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక పోలీస్ స్టేషన్ ల వ్యవస్థ నిర్వీరం అయిపోతున్నా ఏమాత్రం ప్రభుత్వం పట్టించుకోలేదని పోలీసు వ్యవస్థలో నిశ్శబ్దంగా జరిగిన సంచలనమైన విషయం ఏదైనా ఉందంటే అది 98 మంది డిఎస్పి లను గుర్తు చప్పుడు కాకుండా పోస్టింగులు ఇవ్వకుండా ఎస్సీ ఎస్టీ సెల్ వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని వీరు తెలిపారు. ఇప్పటికే పదుల సంఖ్యలో రాష్ట్రంలో డీఎస్పీ లకు పోస్టింగులు లేక ప్రమోషన్ లో ఉన్న సిఐ లకు డిఎస్పీలుగా పదోన్నత ఇవ్వక... నానా అగచాట్లు పోలీసు వ్యవస్థ పడుతుందని. ప్రభుత్వం ఏమి చేయలేని స్థితిలో ఉందని మీరు తెలిపారు. సత్వరమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్య పట్ల చొరవచూపి ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని ఎస్సీ ఎస్టీ బాధితుల పరిరక్షణ కోసం పటిష్టంగా ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పీల వ్యవస్థను పునర్ధరించాలని వీరు డిమాండ్ చేశారు.ఈ సమస్యను పరిష్కారం చేయకుండా చట్టాన్ని నీరు కార్చేలాగా ప్రభుత్వం వ్యవహరిస్తే తప్పకుండా తిరుగుబాటు ఉద్యమం తప్పదని అందుకు రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ సంఘాలను ఇతర ప్రజా సంఘాలను కలిసొచ్చే రాజకీయ పార్టీలను ఏకం చేసి విజయవాడ నడిబొడ్డున మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వీరు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి,జిల్లా నాయకులు కొమ్ము హరిబాబు,ఎస్టి నాయకులు మూడే రూపానాయక్, రాఘవేంద్ర యాదవ్, మహిళా నాయకురాలు మేరీ,గాంధీపురం లారా. సొట్ట రెడ్డి శేఖర్ భాను ప్రకాష్,ఆలీ,మావిళ్ళ వెంకటేష్,రామచంద్ర వీరితోపాటు బహుజన సేన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# టీటీడీ సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలి

**తిరుమలలో సేవలు బాగుంటే ప్రభుత్వానికీ మంచి పేరు వస్తుంది**

**అభివృద్ధి పనుల పేరుతో డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టొద్దు**

**టీటీడీలో మనం ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం**

**వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా టీటీడీని తీర్చిదిద్దాలి**

**సచివాలయంలో నిర్వహించిన తిరుమల తిరుపతి దేవస్థానంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



అమరావతి, ఏప్రిల్ 2:తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అందించే సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలని, భక్తుల మనోభావాలకు, ఆలయ పవిత్రతకు పెద్దపీట వేసేలా ప్రతి కార్యక్రమం, నిర్ణయం ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమగ్రంగా సమీక్ష చేశారు. భక్తులకు అందించే సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై సీఎం సమీక్షించారు. దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా సమావేశంలో చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు చేపట్టిన చర్యలు, వాటి ఫలితాలపై అధికారులు నివేదించారు. 9 నెలల కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై అధికారులు వివరించారు. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు.

### అవసరమైన పనులే చేయండి

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ "తిరుమల దేవాలయంలో సేవలు బాగుంటే ప్రభుత్వానికీ మంచి పేరు వస్తుంది. గత ప్రభుత్వానికి నేటికీ ఇప్పటికే మార్పు కనిపించింది. అయితే ఆ మార్పు 100 శాతం ఉండాలి. అప్పుడే భక్తుల, ప్రజల అంచనాలను మనం అందుకోగలం. పెరుగుతున్న రద్దీ నేపథ్యంలో వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా టీటీడీని తీర్చిదిద్దాలి. ఏ పనులు అవసరమో ఆ పనులు మాత్రమే చేయాలి. శ్రీవారి డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టవద్దు...మనం దేవాలయానికి ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం మాత్రమే. శ్రీవారికి భక్తులు ఇచ్చే కానుకల సొమ్మును ఇష్టారీతిన ఖర్చుపెట్టే అధికారం ఎవరికీ లేదు. ఏడుకొండల వాడి సొమ్ము ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. వందల కోట్ల నిధులను అనేక కార్యక్రమలకు టీటీడీ ఖర్చు చేస్తోంది..దీనిపై ఇంటర్నల్ ఆడిటింగ్ తో పాటు....కాగ్ ద్వారా ఆడిట్ జరిపితే మంచిది. భక్తులు ఇచ్చే వితరణ, విరాళాలు ప్రతి రూపాయి సక్రమంగా ఖర్చు అవ్వాల్సిన అవసరం ఉంది. జవాబు దారీతనం ఉండాలి" అని సిఎం స్పష్టం చేశారు. "టీటీడీలో సమూల ప్రక్షాళన జరపుతాను అని నేను ఎన్నికల ముందు చెప్పాను. చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చిన తరువాత అనేక మార్పులు జరిగాయి. అయితే ఈ మార్పులు 100 శాతం ఉండాలి. ఎక్కడా పాతవాసనలు, పాత వ్యక్తులు కొనసాగకూడదు. అనుభవజ్ఞుల పేరుతో పాతవారిని ఇంకా కొనసాగించ వద్దు. ప్రక్షాళన అనేది 100 శాతం జరగాల్సిందే...దీనిలో మినహాయింపులు లేవు" అని సిఎం అధికారులకు సూచించారు.

### అలిపిరిలో బేస్ క్యాంప్

సమీక్ష సందర్భంగా టీటీడీ బోర్డు తీసుకున్న పలు నిర్ణయాలను, పలు ప్రతిపాదనలను అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 25 వేల మందికి సౌకర్యవంతంగా ఉండేలా ఈ బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా 60 అనుబంధ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్న విషయాన్ని, రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిని వివరించారు. శ్రీవారి సేవకుల విషయంలో కొత్తవారు 90 శాతం మంది ఉంటున్నారని అధికారులు చెప్పగా..సగం మంది పాతవారిని నియమించుకోవడం ద్వారా నాణ్యమైన సేవలు అందించవచ్చని తెలిపారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి రోజుకు 25 వేల మంది వరకూ భక్తులు వస్తారని అధికారులు తెలపగా..దీనికి మరింత అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. బర్డ్ ఆసుపత్రికి డైరెక్టర్ నియామకం, జేఈవో, సివిఎస్‌వో, ఎస్వీబీసీ చైర్మన్ నియామకాలను త్వరలో చేపడతామని సీఎం చెప్పారు. టీటీడీ నుంచి 15 రకాల సేవలు వాట్సాప్‌లో అందిస్తామని అధికారులు చెప్పగా...వెంటనే వాట్సాప్ సేవలు ప్రారంభం కావాలని సీఎం సూచించారు. ప్రతి సేవకు ఆధార్, సెల్ ఫోన్ నెంబర్‌ను లింక్ చేయడం ద్వారా ఎక్కడా అక్రమాలు జరగకుండా ఉండటానికి అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు. మరోవైపు పారిశుధ్య నిర్వహణపైనా దృష్టి పెట్టాలని సిఎం అన్నారు. తిరుమలలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. టీటీడీ పరిధి మొత్తం 2,675 హెక్టర్లలో విస్తరించి ఉండగా....ఇందులో ప్రస్తుతం 68.14 శాతం పచ్చదనం ఉంది. దీనిని 80 శాతానికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### టీటీడీ సేవలపై సంతృప్తి

రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సందర్భాల్లో తిరుమలలో టీటీడీ అందించిన సేవలపై ఫీడ్‌బ్యాక్ సర్వేలో భక్తుల నుంచి అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రథసప్తమి రోజున భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ, అన్నప్రసాదం, పరిశుభ్రత, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అన్ని అంశాలపై 76 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 1 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజు 74 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 3 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు.

మార్చి 9 నుంచి 14 వరకు సాధారణ రోజుల్లో తిరుమల వచ్చిన భక్తుల నుంచి ఐవీఆర్‌ఎస్ విధానంలో చేసిన సర్వేలోనూ అత్యధిక స్థాయి సంతృప్తి వ్యక్తమైంది. క్యూలైన్ నిర్వహణ, సౌకర్యాలపై 65 శాతం మంది బాగుంది అని చెప్పగా, 28శాతం పర్వాలేదని, 7 శాతం మంది బాగోలేదని సమాధానం ఇచ్చారు. అలాగే వసతి, శుభ్రత బాగుందని 74 శాతం, పర్వాలేదని 19 శాతం, బాగోలేదని 7 శాతం మంది చెప్పారు. లడ్డు రుచి-నాణ్యత బావుందని 77 శాతం, పర్వాలేదని 17 శాతం, బాగోలేదని 6 శాతం మంది చెప్పారు. ఇంకా అన్నదానం, కల్యాణకట్ట, టీటీడీ ఉద్యోగుల ప్రవర్తన, లగేజ్ కలెక్షన్-డెలివరీ వంటి అంశాలపైనా ఇదే స్థాయిలో అభిప్రాయాలు వెల్లడించారు. మొత్తంగా ఐవీఆర్‌ఎస్ సర్వేలో 61 శాతం మంది భక్తులు టీటీడీ సేవలు బావున్నాయని మెచ్చుకున్నారు. 27 శాతం పర్వాలేదన్నారు. 12 శాతం మంది భక్తులు బాగోలేదన్నారు.

### టీటీడీ అనుబంధ ఆలయాల అభివృద్ధి :

అమరావతి రాజధానిలోని వెంకటపాలెంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయనున్నారు. చుట్టూ ప్రాకారం నిర్మాణంతో పాటు ఒక రాజగోపురం, మూడు గోపురాలు నిర్మించనున్నారు. దీనికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలుస్తారు. అలాగే ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని విస్తరణ పనులతో పాటు సుందరంగా తీర్చిదిద్దనున్నారు. కరీంనగర్, కొడంగల్, నవీ ముంబై, బాంద్రా, ఉలుందుర్పేట, కొయంబత్తూరులో చేపట్టిన శ్రీవారి ఆలయాల నిర్మాణం-అభివృద్ధి కార్యక్రమాలపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, జే ఈ వో వీరబ్రహ్మం ,చీఫ్ విజిలెన్స్ అధికారి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్




శాంతిపురం మండలం ఏప్రిల్ 2 మనం న్యూస్: తమిళనాడు చెందిన ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్ మరియు వారి సిబ్బంది పట్టుకున్నారు. పోలీసుల కథనం మేరకు రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అవహనాలు తనకి నిర్వహిస్తుండగా అశోక్ లేలాండ్ వాహనంలో 58 మూటలు కలిగిన 3009 కేజీల రేషన్ బియ్యం ను అక్రమంగా తమిళనాడు బార్డర్ నుండి కర్నాటక రాష్ట్రం, బంగారుపేట లోని రైస్ మిల్లులకు తరలిస్తున్నట్టు గుర్తించి ముద్దాయిలను పట్టుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం విలువ సుమారు 90,000 విలువ చేయొచ్చని అంచనా వేశారు. ముద్దాయిలను శాంతిపురం మండలం నడింపల్లి చెందిన టీ వీ తులసిరామ్, వి కోట మండలం కొత్తపల్లికి చెందిన కుశాల్ కుమార్, గుడిపల్లి మండలం యామగానపల్లి చెందిన బి నాగేంద్ర గా గుర్తించి కేసు నమోదు చేసినట్టు ఎస్సై నరేష్ తెలిపారు. ఎవరైనా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ఎస్ఐని సన్మానించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు



వెదురు కుప్పం, ఏప్రిల్ 2 : మనం న్యూస్ : వెదురు కుప్పం స్థానికపోలీస్ స్టేషన్లో ఉగాది సందర్భంగా బుధవారం జాతీయ హ్యూమన్ రైట్స్ అధ్యక్షు డు ఢిల్లీ బాబు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ సభ్యులు ఎస్ఐ వెంకటసుబ్బయ్య ను సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజ లకు ఏదైనా సమస్యలుంటే వాటిని అధికారులు దృష్టి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అం దులో హ్యూమన్ రైట్స్ సభ్యులు ముందు ఉంటామని తెలిపారు. ప్రజలకి, ప్రభు త్వానికి మధ్య వారధిగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఢిల్లీ బాబు, బాలకృష్ణయ్య, చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి, వెంకట ముని, మండల డైరెక్టర్ శాంతి కుమార్, సభ్యులు ప్రభాకర్ ఆలీ అబ్బాస్, జవహర్, తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం గోడౌన్ పరిశీలించిన తాసిల్దార్ రమేష్ బాబు



బంగారుపాలెం పూతలపట్టు ఏప్రిల్ 2 మనం న్యూస్: పూతలపట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ బియ్యం గోడౌన్ ని బుధవారం తాసిల్దార్ రమేష్ బాబు పరిశీలించారు. పూతలపట్టు గోడౌన్ నుండి పెనుమూరు. ఐరాల. పూతలపట్టు మండలాలకి రేషన్ సరుకులు సరఫరా చేస్తారు. బియ్యం కార్డుకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని నిత్యవసర వస్తువుల రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వపాఠశాలలకుఅందించే రాగి పిండి.బెల్లం.వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోడౌన్ అధికారి పూజిత తదితరులు పాల్గొన్నారు.


## ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం

బంగారుపాళ్యం ఏప్రిల్ 2 మనం న్యూస్ : చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో బంగారుపాళ్యం సంత వీధిలోని ఎంపిపి పాఠశాలలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి విద్యార్థులకు నోటి ఆరోగ్యం గురించి వివరిస్తూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్రమం తప్పకుండా పళ్ళు తోముకోవాలని నోరు ఆరోగ్యంగా ఉంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది నిజముద్దీన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పులివర్తి నాని కృషితో... ఫ్లడ్ లైట్ వెలుగులో భాకారపేట

**అభివృద్ధితో మారిన చిన్నగొట్టిగల్లు మండల రూపురేఖలు...**

**ఎమ్మెల్యే పులివర్తి నాని పని తీరు పై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్న వైనం**



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 2 మనం న్యూస్: ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక చొరవకు భాకరాపేట బస్టాండ్ కూడలి ప్రాంతం,మిరమిట్లు గొలుపే విద్యుత్ కాంతులతో వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఎప్పుడూ నిత్యం రద్దిగా ఉండే భాకారాపేట కూడలి ప్రాంతంలో ఒక్కప్పుడు కరెంట్ పోతే చాలు కారు చీకట్లు కమ్ముకొనివేవి. ఆ అంధకారంలోప్రజలకు ఎన్నో ఎన్నో ఆటంకాలు,ఆ సమయంలో ఎన్నో అసాంఘిక కార్యకలాపాలు జరిగేవి.ఆ వచ్చి రాని కరెంట్ కోసం ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడేవారు.ఉదయం ఐతే పంచాయతీ సిబ్బంది లైట్లు ఆఫ్ చేయాల్సిందే. సాయంత్రం ఐతే లైట్లు వేయాల్సిందే.ఐతే ఎంతోమంది పాలకులు వచ్చినా గాని, భాకారాపేట కూడలి ప్రాంతాన్ని మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా అభ్యుదయం కోసం అభివృద్ధికి సరికొత్త నిర్వచనం చేశారు.ఆయన చేసే ప్రతి పని ప్రజలకు ఉపయోగ పడే విదంగాను, అత్యంత ప్రజాదరణ పొందేవిధంగా సేవలు అందించారు .భాకారాపేట కూడలికి 6 లక్షల రూపాయల విలువ గల ఫ్లడ్ లైట్లు అమర్చడంతో అత్యంత ప్రకాశవంతమైన వెలుగులుతో భాకరాపేట కూడలి ప్రాంతం సరి కొత్త రూపురేఖలను అందుకుంది. ప్రజలు గెలిపించిన నాయకుడు.... ప్రజల కోసం పనిచేస్తే ఎలా ఉంటుందో,అలా ఎమ్మెల్యే పులివర్తి నాని...తన పై నమ్మకం పెట్టి గెలిపించిన ప్రజలకోసం చేసి చూపించిన అభివృద్ధి కార్యక్రమాలు ఆ ప్రజలనే గెలిపించేలా చేశాయని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తుండడం సర్వత్రా చర్చినీయాంశంగా మారింది.